
# పదచదరంగం

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ సెప్టెంబరు 15, 2006. **కూర్పు : సుశ్రీ.**



**ఆధారములు**

**అడ్డం:**

1. ఇష్టమైన సంగీతము విన్నప్పుడు ఇది వేస్తాం! బయట ఊరికి వెళ్తున్నప్పుడు ఇంటికీ ఇది వేస్తాం! డబడబా మాట్లాడుతుంటే నోటికి ఇది వెయ్యమని అనడం కూడా పరిపాటి. (3)

3. చలోక్తి + చలోక్తి = ? (4)

6. వేగమున (4)

7. అరటి, పరుషములలో ఒకదానితో మొదలు. (3)

9. పిదప, అస్తవ్యస్తముగా. (4)

12. తరగని ఆస్తిని సంపాదించినవాడు, జనం దృష్టిలో 'ఈ' మంతుడే. (1)

13. మేఘములు. (3)

14. ఓ సంగీతదర్శకుడు, ఏ 'మహదేవన్'. (2)

16. హలము. (3)

17. 'మూడునాళ్ళ' లో మూడు ఏకాక్షరమై, చివరి రెండు అక్షరములను తారుమార్రైతే. (3)

18. క్వినైన్ అనే ఔషదాన్ని తయారు చెయ్యడానికి సింకోనా చెట్టుయొక్క ఏ భాగాన్ని ఉపయోగిస్తారు? (3)

19. వేయించు అనేదానికి సమానార్థమునిచ్చు రెండక్షరముల పదము. (2)

20. పూజానంతరము హారతి ఇవ్వడానికి ఉపయోగించే ద్రవ్యము. ఆస్తులు తరిగిపోతే హారతి'----'లా హరించుకు పోయాయని అనడం సర్వసాధారణం. అపసవ్యముగా. (4)

**నిలువు:**

1. 'తారకలు' ఏకవచనము. (3)

2. 'శ్రీకృష్ణుని పిల్లనగ్రోవి' పేరు గల వ్యక్తిని ఇలా పిలుస్తాము. (3)

3. నూనె, తైలం. (3)

4. వర్షములో, క్రింద నుండి పైకి. (3)

5. 'తలరాతలు' లో ఇమిడిన 'తరములు' కి వికృతి. (3)

8. బట్టలు కుట్టేపనివాడు. (2)

10. 27 నక్షత్రములలో రెండవది పేరుగా గల ఓ సినీరచయిత, నటుడి ఇంటిపేరు. (4)

11. బొబ్బిలిలా ధ్వనించే పెద్దపులి పర్యాయపదం. (3)

12. 'శ్రీకాళహస్తి' లో సాలెపురుగు. (1)

13. భర్త. (3)

15. గణాధిపతికి చివరి అక్షరం, 'క'కు కొమ్ము పోయింది. (4)

16. శ్రీ చంద్రబాబు నాయుడుగారి ఇంటిపేరులో ఓ దీర్ఘం పోయి, పీచు అయ్యింది. (2)

17. 'అగర్తలా' రాజధానిగా గలిగిన రాష్ట్రము. (3)

18. గౌరవము, సామర్థ్యము. వాడుకలో మురిపించుకోవడాన్ని 'ఇది' చెయ్యడం అంటారు. (2)

19. "తినగ తినగ 'ఇది' తియ్యనుండు" అన్నది వేమన సూక్తి. (2)